నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | డిసెంబర్ 13, 2023 | www.navatelangana.com

కలిసి మెలిసి జీవిద్దాం : ఎమ్మెల్యే యెన్నం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి జీవిద్దామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ట్యాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్యార్మి లో పాల్గొని ప్రసంగించారు. మానసిక ఒత్తిడిని జయించాలంటే ఒకరికి ఒకరు తోడుగా ఉండాలి అని, ఆత్మీయులతో ఇలా సరదాగా సందడిగా ఉంటే ఉత్సాహంగా ఉంటుంది అని ఆయన అన్నారు. జీవితంలో ఆత్మీయులను పొందడం గొప్ప సంపద అని ఆయన చెప్పారు. టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ వారికి మౌళిక సదుపాయాలు కల్పించడం అలాగే కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రకారం ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గారి దృష్టి కి వీరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాములు , నిజాం, నిరంజన్, ఖాదర్, జహంగీర్, తన్వీర్, వాసిమ్, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవగాహన



నవతెలంగాణ- హన్వాడ

మండలంలోని ఎంఆర్సి కార్యాలయం నందు ఎంఈఓ రాజు నాయక్ అధ్యక్షతన ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యుడైస్ ప్లస్ డ్రాప్ క్లియరెన్స్ ఓఎస్ సి సర్వే ఎఫ్ ఎల్ ఎన్ మొదలగు అంశాల గురించి ప్రాథమిక ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎంఎస్ఓఎఫ్ఎల్ ఎన్ వెంకట్ రాములు సిఆర్పిలు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- హన్వాడ

నేడు మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మహబూబ్నగర్ శాసనసభ్యులు ఏ న్నం శ్రీనివాస్ రెడ్డి హాజరవుతారని అన్నారు మండలంలోని సర్పంచులు ఎంపిటిసిలు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

నేడు ఎంబీసీ చర్చిలో క్రిస్మస్ సెలబ్రేషన్స్

- చైర్మన్ రెవరెండ్ వరప్రసాద్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని కల్వరి ఎంబీసీ చర్చి ఆవరణలో నేటి (బుధవారం) సాయంత్రం 6 గంటలకు క్రిస్మస్ సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నట్లు చర్చి కమిటీ చైర్మెన్, పాస్టర్ రెవరెండ్ వరప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంబీసీ చర్చి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాపులను రక్షించుటుకు యేసు ప్రభువు ఈ నెలలోనే జన్మించారని అన్నారు. క్రీస్తు చూపిన ప్రేమ, అనురాగం యావత్ ప్రపంచానికి ఆదర్శమన్నారు. అన్నారు. ఎంబీసీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు తమవంతుగా ప్రతి నెల కొంత ఆర్థికసహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 25వ తేదీన క్రీస్తు జన్మదినాన్ని జరుపుకోవడం పరిపాటియని అన్నారు. నేటి సాయంత్రం జరిగే వేడుకల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖుల సందేశాలు ఉంటాయని తెలిపారు. ఈ వేడుకల్లో హైదరాబాద్లోని డెస్టినేషన్ చర్చి పాస్టర్ సైలస్ రెజినాల్డ్ ముఖ్య సందేశం ఇస్తారని తెలిపారు. వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎంపీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేసి. నర్సింలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం వేడుకల బ్రోచర్లను 'ఆవిష్కరించారు. సమావేశంలో కల్వరి ఎంబీ చర్చి వైస్ చైర్మన్ బీఐ.జేకబ్, కార్యదర్శి జేఐ.డేవిడ్, కోశాధికారి టీఎ.స్టిఫెన్, సంయుక్త కార్యదర్శి ఇమ్మాన్యుయేల్ రాజు, దాసరి సుందర్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలో ఏరులై పారుతున్న మద్యం

-బెల్ట్ షాపులపై మీద ఎక్కడ ?

నవతెలంగాణ- బాలానగర్

మండల కేంద్రాలలో వైన్ షాపులు గ్రామాలలో బెల్ట్ షాపులు ఎక్సైజ్ అధికారుల నిఘా ఎక్కడ ప్రతి గ్రామంలో ప్రతి కిరాణం షాపులో మద్యం అమ్మకాలు భారీగా పెరిగిపోయాయి గతంలో ఒక గ్రామంలో ఒకటి రెండు చోట్ల బెల్ట్ షాపులు ఉండగా నేడు ప్రతి దుకాణంలోనూ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మండల కేంద్రం నుండి గ్రామాలకు తెచ్చి పది నుండి 50 రూపాయలకు అధిక అమ్మి ధరలకు డబ్బులు దండుకుంటున్న సంగతి విధితమే.

మండల కేంద్రంలో హెూల్సేల్ 1 రిటైల్ షాపు ఒకటి పర్మిషన్లు తీసుకొని గ్రామాలకు మద్యం చేరవేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా చేయకపోవడంతో గ్రామాలలో అధిక ధరల విక్రయిస్తున్న మద్యం ప్రియులు కొని తాగాల్సి వస్తుందని పలువురు తెలిపారు. రైస్ మిల్లుల వద్ద మద్యం మమకారులు జరుగుతున్నాయి .ఇక్కడ పనిచేస్తున్న బీహార్,ఒరిస్సా,జార్ఖండ్ ,పంజాబ్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు అధికంగా ఉన్నారు. వారి ఆసరా చూసుకొని గ్రామాలలో బెల్ట్ షాపులో యజమానులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిసింది. గ్రామాలలో మినరల్ వాటర్ .శీతల పానీయాలు లాగా బీర్లు మద్యం అమ్మకాలు జోరుగా నడుస్తున్నాయి



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవ తెలంగాణ- మిడ్జిల్

అనారోగ్యానికి గురై మృతి చెందడంతో మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన గుర్కమల్లయ్య యాదవ్ మృతి చెందాడు వాళ్ల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శోకసముద్రంలోవున్నా ఆయన కుటుంబాన్ని పరామర్శచి ప్రజా సేవకుడు కొప్పుల మధు కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శేఖర్ యాదవ్ గారు లింగం గౌడ్ విభూతి శంకరయ్య మారేడి తిరుపతి శంకర్ గౌడ్ తదితరులు వున్నారు.




భయం ..భయం

- శిథిల వ్యవస్థకు చేరిన వంతెన
- పట్టించుకోని ఆర్అండ్ బీ అధికారులు
- రాకపోకలు ఇబ్బందులు
- భయపడుతూ వాహనదారుల ప్రయాణం
- వర్షం వస్తే చాలు నీరంతా వంతెన పై నిలిచి వైనం

నవ తెలంగాణ- వీపనగండ్ల

వనపర్తి జిల్లా మండల వీపనగండ్ల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ సమీపంలో వెలగొండ వెళ్లే మధ్యలో ఉన్నవాగుపై సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన వంతెన ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. వర్షం వస్తే చాలు నీరంతా వంతెన పై నిలిచి పోయి కారణం జరుగుతుంది. అకాల భారీ వర్షం వస్తే నీరంతా బ్రిడ్జి పైకి ఎక్కి పారడం జరుగుతుంది. వరద నీరు తో పైనుంచి కొట్టుకొచ్చిన వృక్షాలు చెత్తాచెదారం అంత వంతెన క్రింది భాగంలో నిలిచిపోవడంతో వంతెనకు ప్రమాదంగా మారింది. సుమారు పొడవున ఉన్న వంతెన కొన్నిచోట్ల కుంగి పోయింది. వర్షానికి ఏ క్షణమైన కూలిపోయే పొచ్చని స్థానికులు భయంగానే ప్రయాణం సాగిస్తున్నారు. వంతెనకు పై భాగంలో





గోపాల్ దిన్నె రిజర్వాయర్ ఉండడంతో వర్షాకాలంలో భారీ వరద నీరు ప్రవాహంతో ఈ వంతెనకు క్రింది భాగంలో సమాంతరంగా నీరు వెళ్లకుండా ఓకే పిల్లర్ గుండ వెళ్లడంతో పిల్లరంతా కోతకు గురవుతుంది దీంతో పిల్లర్ కూలి కుంగిపోయే ప్రమాదం పొంచి ఉంది. వంతెనకు సమాంతరంగా నీళ్ల వెళ్ళాక పక్క పొలాల మీదికి ఎక్కి పారడం వలన పంట పొలాలు కోతకు గురవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవరిస్తున్నారని సమాచారం. వంతెన పై కొన్నిచోట్ల గుంతలు ఏర్పడడంతో ఆ గుంత లో కొంత డాంబర్ వేసి పూడిచారు. కానీ మళ్లీ గుంతలుగా ఏర్పడింది. వంతెనకు ఇరు పక్కల రక్షణ వాళ్లు శిథిలావస్థకు చేరి పగిలిపోవడం జరిగింది. దీంతో వాహనాలు రాత్రి వేళలో వంతెన పైనుంచి క్రిందపడి ప్రమాదాలు జరిగే అవకాశముందని వాహనాదారులు తెలిపారు. వంతెన కొంత దూర సమీపంలో మూలమలుపు దగ్గర అనేకసార్లు ద్విచక్ర వాహనదారులు కింద పడి చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. వర్షాకాలం రాకముందే ఇప్పటికైనా జిల్లా అధికారులు వంతెనను పరిశీలించి నూతన వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

గోవర్ధనగిరి గ్రామ సమీపంలో వెలగొండ వెళ్లే మధ్యలో ఉన్నవాగుపై సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన వంతెన ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది.ఈ వంతెన గుండా నిత్యం కొల్లాపూర్ బస్సులు తోపాటు వందలాది ఇతర ప్రైవేటు వాహనాలు వెళ్తుంటాయి. వాహనాదారులు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. దీంతో వాహనదారులు భయపడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. అయినా ఆర్అండ్‌బి శాఖ అధికారులు పట్టించుకోవడం పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



కొత్త వంతెన నిర్మించాలి



గతంలో 2009 వరదల తాకిడికి వరద నీరు ఎక్కి పారి కొంత భాగం కోల్పోయింది అప్పట్లో తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. కొన్నిచోట్ల పగుళ్ల ఏర్పడ్డాయి ప్రస్తుతం ప్రమాదకరంగా వంతెన ఉంది అధికారులు వంతెనలు పరిశీలన చేసి కొత్త వంతెన నిర్మించేందుకు కృషి చేయాలి.

ఆకుల, సురేష్, వాహనదారుడు గోవర్ధనగిరి గ్రామం

వంతెన పిల్లర్ కోతకు గురవుతుంది



వంతెన క్రింద భాగంలో వరద నీరు ఓకే వైపు పిల్లర్ కింద వెళ్లడంతో కోతకు గురవుతుంది దీంతో బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. వరద నీరు సమాంతరంగా వెళ్లేటట్లు చూడాలి.

లక్ష్మయ్య, గోవర్ధనగిరి

ఆర్ అండ్ బీశాఖ అధికారులు వంతెనను పరిశీలించాలి



గోవర్ధనగిరి గ్రామ సమీపంలో ఉన్న వంతెనను ఆర్అండ్ బీ శాఖ అధికారులు పరిశీలించి జిల్లా ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాలి.

ఎండి. మహబూబ్ పాషా,
సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి గోవర్ధనగిరి

వంతెనకు అడ్డంగా నిలిచిన వృక్షాలను తొలగించాలి



వరద నీరు వంతెన కింద సమాంతరంగా వెళ్లకపోవడం వంతెనకు పై భాగంలో నుంచి వచ్చిన వరద నీటితోపాటు వృక్షాలు వచ్చి అడ్డంగా నిలిచిపోయాయి. వల్ల వరద నీరు సరిగా వెళ్లక పక్కన ఉండే పొలాలకు ఎక్కి పోరి పొలం కోత పూరి కావడం జరుగుతుంది.

రవి, గోవర్ధనగిరి గ్రామం

100శాతం కష్టం మిల్లింగ్ రైస్ డెలివరీ చేయాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈ నెలాఖరు నాటికి నూటికి నూరు శాతం కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ .మోహన్ రావు అన్నారు.మంగళవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని ఎన్ఐ సి సమావేశ మందిరంలో పౌర సరఫరాలు, భారత ఆహార సంస్థ అధికారులు, రైస్ మిల్లర్లతో ఈ సంవత్సరానికి సంబంధించిన కష్టం మిల్లింగ్ రైస్ పై సమీక్ష నిర్వహించారు. మిల్లుల వారిగా డిసెంబర్ 31 నాటికి నిర్ణయించిన మేరకు సీఎంఆర్ చెల్లింపు పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని సుమారు 43 రైస్ మిల్లులు అత్యధికంగా సిఎంఆర్ పెండింగ్లో ఉన్న వాటిగా గుర్తించి ఆ మిల్లుల యాజమాన్యంతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సిఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లతో కోరారు.పౌర సరఫరాల శాఖ ఏన్ ఫోర్స్ మెంటు అధికారులు ప్రతి రోజు సి ఎం ఆర్ ను పర్యవేక్షించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు టార్గెట్ ప్రకారం సిఎంఆర్ చెల్లించేందుకు అవసరమైన స్థలాన్ని వారికి అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా హమాలీల సంఖ్యను పెంచాలని అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ప్రవీణ్, డిఎస్ఓ శ్రీనివాస్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజీఎం ,డిపో మేనేజర్ అస్లాం ఏన్ఫోర్స్మెంట్ సిబ్బంది, రైస్ మిల్లర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.



ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

- ముదిరాజ్ సంఘం రాష్ట నాయకులు రాజేశ్వర్

నవతెలంగాణ- మిడ్జిల్

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటోమే నమ్ముకుని జీవిస్తున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి పాల్గొని మాట్లాడారు. లక్షల రూపాయలు పెట్టి ఎంతోమంది ఫైనాన్సులో ఆటో తెచ్చుకున్నారని ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు పెట్టడంతో ఆటోలలో మహిళలు ఆటోలు ప్రయాణించడం లేదని ఆటో నే నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ప్రభుత్వము త్వరగా నిర్ణయం తీసుకొని ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. అనంతరం రాలిగా బయలుదేరి తహసీల్దార్ రాజు నాయక్ పత్రాన్ని అందజేశారు. తాసిల్దార్ రాజు నాయక్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం మండల అధ్యక్షులు షేక్ సలీం, ఉపాధ్యక్షులు రాములు ,కోశాధికారి యాదయ్య డ్రైవర్లు నరేందర్, జంగయ్య గౌడ్ ,రమేష్,శేఖర్, నరేష్ ,లక్ష్మయ్య,రవి ,జంగయ్య పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ మిడ్జిల్

మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన గురక మల్లయ్య (75) అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ స్థానిక నాయకులతో సమాచారం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అంత్యక్రియల నిమిత్తం కోసం ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు గ్రామ సర్పంచి జంగారెడ్డి ఐదువేల రూపాయలు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. మల్లయ్య మరణం కుటుంబానికే కాకుండా గ్రామంలో తీరని లోటని సర్పంచ్ జంగారెడ్డి అన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శేఖర్ యాదవ్, తిరుపతయ్య, పర్వతాలు యాదవ్, లకుమాల మన్యం, నిరంజన్, వెంకటయ్య ,రామచంద్రయ్య, కంచన్ పల్లి మన్యం, శేఖర్, కృష్ణయ్య ,యువసేన సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ రోడ్డుతో ' ఇబ్బందులు '

- డబుల్ బీటీ రోడ్డు పనులు జరిగిన.
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.
- 56 కోట్ల రూపాయల పనులు జరిగిన...

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలో పెద్దరే వెళ్లి డబ్బులు రోడ్డు పనులు మంజూరు అయ్యేనా పనులు జరిగిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు ప్రమాదాల గురవుతున్న ప్రయాణికులు బాలనగర్ జాతీయ రహదారి నుండి పెద్ద రేవెల్లి .జడ్చర్ల మండలం గంగాపూర్ వరకు 56 కోట్ల వ్యయంతో డబల్ రోడ్డు పనులు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంజూరు అయినట్లు ప్రకటించారు. రోడ్డు పనులు జరగకపోవడంతో వాహనదారులు ప్రయాణికులు సింగిల్ బిటి రోడ్డుతో అనేక ఇబ్బందులు పడుతూ అరచేతిలో ప్రాణం పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తుందని ప్రయాణికులు తెలిపారు. బాలానగర్ నుండి గౌతాపూర్. బోడజాన్సంపేట. పెద్దరేవెల్లి .చిన్న రేవెల్లి .ఇరుకుగా ఉండటంతో రోడ్డు పక్కన గుంతలు గుంతల మయం ఉండటంతో వాహనదారులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. మండల పరిధిలోని బీఎస్సీ పిఎల్. పాలు ఇతర క్రషర్ మిషన్లుమణికంఠ క్రిషన్ మిషన్లు కంకర ఇతర ప్రాంతాలకు ఓవర్ లోడ్ వెళ్లడంతో పారి వాహనాలకు రోడ్డు గుంతల మయం అయ్యింది ఈ గుంతల మయం పూడ్చటానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 30 లక్షల రూపాయల వ్యయంతో మెయింటెనెన్స్ చేయించినప్పటికీ గుంతలు యధావిధిగా ఉండి ఉన్నాయి. దీంతో వాహనదారులు అరచేతిలో ప్రాణం పెట్టుకుని మండల కేంద్రానికి రావాల్సి వస్తుందని ప్రయాణికులు తెలిపారు. వాహనాలు వచ్చేటప్పుడు పోయేటప్పుడు దుమ్మధులి పేరుకుపోవడంతో వాహనదారులు కింద పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి కనీసం అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.





రామ్మోహన్‌కు ఘన సన్మానం

వీపనగండ్ల : ఉమ్మడి మండలంలో చెల్లెపాడు గ్రామపంచాయతీ గ్రామంలో కొల్లాపూర్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి అధిక మెజార్టీ రావడానికి కృషి చేసిన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పురం, రామ్మోహన్‌ను కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ,ఎన్ఆర్ఐ, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రామ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అధిక మెజార్టీ తీసుకురావడానికి ప్రయత్నించిన కార్య కర్తలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు గంగారి శ్రీను, గువ్వల రామకృష్ణ, జగదీష్, నరసింహ, అంబన్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన కరస్పాండెంట్



వనపర్తి రూరల్ : మాస్టర్ మైండ్స్ హైస్కూల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి జీ రుద్ర ఈ నెల 9,10 తేదీలలో వరంగల్లో జరిగిన అండర్ -10,11,12కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో గోల్డ్ మెడల్ సాధించినట్లు మాస్టర్ మైండ్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎం గౌతమ్ కుమార్ తెలిపారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీలలో ఢిల్లీలో జరగబోయే కేలో ఇండియా నేషనల్ కు అర్హత సాధించినట్లు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

గ్రంథాలయ పీరియడ్‌ను నిర్వహించాలి

• డీఈవో అబ్దుల్ ఘనీ

నర్వ : ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పీరియడ్‌ను విధిగా నిర్వహించాలని నారాయణపేట జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘనీ సూచించారు. మంగళవారం నర్వ మండలంలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఎఫ్ ఎల్ ఎన్ , జాలి ఫోనిక్స్ పరిశీలకుల సందర్శనలో బాగంగా పాఠశాలలో గమనించిన అంశాలు ఎఫ్ఎల్ఎన్ ప్రకారము ఉపాధ్యాయుల బోధన,విద్యార్థుల అభ్యసన సాధన పుస్తకాల రాత అంశాలను మరియు జాలి ఫోనిక్స్‌ను పరిశీలించారు. ఈ సందర్శనకు సంబంధించిన సమీక్ష సమావేశాన్ని నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి వెంకటయ్య, ఎంఎన్ఓ రాజేష్ ,నర్సింలు, డీఆర్పీలు లక్ష్మన్న, శ్రీకాంత్, రాఘవేందర్, జానకి రాములు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లేష్, సత్యనారాయణరెడ్డి, బీసం శ్రీనివాసులు, శివ శంకర్, బాలరామ్ ,వెంకటేష్, ఉస్మాన్, రాజు, రాణి, హరీష్ కుమార్, ఉస్మాన్ ఖాదర్, సీఆర్పీలు నర్సింహులు, రోజా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు రుణాలు చెల్లించి..
బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడండి : మేనేజర్

వీపనగండ్ల : రైతులు రుణాలు చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలని ఐఓబీ బ్యాంకు మేనేజర్ రవీంద్రబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేనేజర్ మాట్లాడుతూ ఐఓబీ బ్యాంకు పరిధిలో ఉన్న గ్రామాల రైతులు పెండింగ్ లో ఉన్న పైప్ లైన్ లోన్లు, ముద్ర లోన్లు, లోన్లు వాటికి వన్ టైం సెటిల్మెంట్ కింద చెల్లించే అవకాశం ఉందని, రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు. పంట రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని సాయి వెంకటేశ్వర సప్లయర్స్ షాప్ ముందు ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఆత్మకూరు ఎస్సై నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా ఫోటోలోని వ్యక్తిని గుర్తించినట్లయితే ఆత్మకూరు ఎస్సై సెల్ నెంబర్ 7126 70631నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



– ఆర్థిక సాయం అందజేత

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపాలిటీలో 8వ వార్డ్ కు చెందిన ఇస్తరాకుల గోవిందు ముదిరాజ్, ఐదో వార్డుకు చెందిన సత్తూరి లక్ష్మీదేవమ్మ అనారోగ్య కారణం చేత మృతి చెందినట్లు మంగళవారం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్క శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి వారి కుటుంబాలకు రూ. 5000 రూపాయల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, రంజిత్ కుమార్, వెంకటేష్ సాగర్,సురేందర్ గౌడ్, శివ సాయి, సుధాకర్‌గౌడ్ ,జాంగిర్ ,షఫీ ఎండి, సోహైబ్, వలిల తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెబ్బేరు : వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి ఆదేశాల మేరకు సూగూరు గ్రామంలో పెబ్బేరు జెడ్పీటీసీ పెద్దింటి పద్మా వెంకటేష్, సూగూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహనాయుడు ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం.. వరి ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యం విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ మౌలమ్మ, బుక్కుకిపార కళావతమ్మ, మంగమ్మ, మధుసూదన్ రెడ్డి, ఎర్రవటి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, పంచాయతీ సెక్రెటరీ, కుమ్మరి అద్వానీ, అపరాల మన్యం, దండు శివుడు, బోయ శ్రీనివాసులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



మంత్రి జూపల్లికి స్వాగతం

వనపర్తి రూరల్ : రాష్ట్ర ఆబ్కారి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం గద్వాల పర్యటన ముగించుకుని వనపర్తికి విచ్చేసిన సందర్భంగా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ , అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు, డీఎస్పీ ఆనంద రెడ్డి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు . వనపర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ్యులుగా విజయం సాధించిన తిరుమల హిల్స్ లో గల తూడి మెగారెడ్డి నివాసంలో మంత్రి జూపల్లి కలిసి మెగా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



తప్పులు లేకుండా..
ఓటర్ జాబితాను తయారు చేయాలి

• కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

వనపర్తిరూరల్ : వచ్చే గ్రామ పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ స్థానిక ఐడీఓసీ ప్రజావాణి హాల్లో సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై తహసీల్దార్లు, డీటీలు , బీఎల్ఓ, సూపర్వైజర్లతో ఓటర్ జాబితా తయారుపై సమీక్ష నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1జనవరి 2024 నాటికి 18 సంవత్సరాల వయసు పూర్తిచేసిన యువతకు ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేయించాలని, వచ్చినటువంటి దరఖాస్తులను మాత్రం చాలా జాగ్రత్తగా పరిశీలించి అర్హులందరికీ ఓటరు జాబితాలో నమోదు చేసేవిధంగా చూడాలని అన్నారు. నమోదు, తొలగింపు చేసేటటువంటివి, పోలింగ్ స్టేషన్ మార్పు చేర్పులు ప్రతిదీ ఒక పద్ధతి ప్రకారం, నిబంధనల ప్రకారం జరగాలని సూచించారు. ఓటరు జాబితా తప్పులు లేకుండా సిద్ధం చేసేందుకు తహసీల్దారులు బీఎల్ఓ సూపర్వైజర్లు గ్రామాలలో తిరిగి బీఎల్ఓ లతో కూర్చొని ప్రక్షాళన చేసుకోవాలని సూచించారు . అవసరమైన చోట కొత్త పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేసుకునేందుకు ఇప్పుడు మంచి అవకాశం ఉందని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని ఆదేశించారు. నిబంధనలను పాటించకుండా ఓటరు జాబితా నుంచి చనిపోయిన వారి పేరు తొలగించవద్దని ,విధిగా నిబంధనలు పాటించాలని సూచించారు. ఎస్ ఎస్ ఆర్ 2024 ప్రకారం.. డిసెంబర్ 20 నుంచి జనవరి 5 వరకు పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ, ప్రస్తుతం ఉన్న ఓటర్ జాబితాలోని తప్పులను గుర్తించి



సవరించే ప్రక్రియ చేపట్టాలని అన్నారు. జనవరి 6న ముసాయిదా జాబితా ప్రచురించాలని, ఆరో తేదీ నుంచి జనవరి 22 వరకు అభ్యంతరాలను స్వీకరణ ఉంటుందని ఫిబ్రవరి రెండు వరకు అన్ని ఫిర్యాదులు పరిష్కరించి 6న తుది జాబితా ప్రచరణకు కమిషన్కు పంపించాలన్నారు.



ఫిబ్రవరి 8న 2024న ఓటరు తుది జాబితా ప్రకటించాల్సి ఉంటుందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండిన యువతీ, యువకులు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంబడి అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు , తహసీల్దార్‌లు, డీటీలు , బీఎల్వోలు , సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసుని సేవలో.. ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి



పెద్దమందడి : వనపర్తి ఎమ్మెల్యే తుడి మెఘారెడ్డి ప్రమాణస్వీకారం తర్వాత తొలిసారిగా మంగళవారం పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మదిగట్ల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి 1001 కొబ్బరికాయలు కొట్టి మొక్కును చెల్లించుకున్నారు. తొలిసారిగా తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం కింద ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలు పెంచడం జరిగిందని వారన్నారు. ఇప్పటికే రెండు హామీలు అమలు చేశామని, మరో నాలుగు హామీలను కుడా త్వరలోనే అమలు పరుస్తామని తెలిపారు. తమను శాసనసభకు పంపించిన వనపర్తి ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. మద్దిగట్ల గ్రామంతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ పుట్టామోని నారాయణ, మాజీ ఎంపీటీసీ రాంచంద్రయ్య గౌడ్, వివిధ మండలాల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పల్లకీ సేవలో మేగారెడ్డి..

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా పరిధిలోని చీమలగుంటపల్లి గ్రామ శివారులోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా గ్రామస్తులు చేపట్టినటువంటి లక్ష్మీ నరసింహస్వామి పల్లకి సేవలు వనపర్తి ఎమ్మెల్యే తోడిమేగారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి పల్లకి సేవలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి , మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ , గ్రామస్తులు నరేందర్ రెడ్డి , వెంకటయ్య , ఆలయ అర్చకులు , గ్రామస్తులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన సీపీఐ(ఎం) నాయకులు

ఆత్మకూరు : మక్తల్ నియోజకవర్గంలో మంగళవారం రాత్రి వనపర్తి, నారాయణపేట జిల్లాకు చెందిన సీపీఐ(ఎం) నాయకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భంగా నాయకులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి ఎండీ జబ్బార్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జీ .ఎస్. గోపి ,మక్తల్ , మాగనూరు మండల నాయకులు ఆంజనేయులు, గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

మేఘారెడ్డిని కలిసిన అంగన్వాడీలు



వనపర్తి రూరల్ : అంగన్‌వాడీ కార్యకర్తలు, యూనియన్ జిల్లా గౌర అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు మంగళవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్య కర్తలు మేఘారెండ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయనకు వివరించారు. తమ జీతాలు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని, తమ డిమాండ్లు ఇంకా నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యలను త్వరితగతిన తీర్చాలని వారు కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ మీ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి పెబ్బేరు ప్రాజెక్టు నాయకులు భారతి వనపర్తి ప్రాజెక్టు కార్యదర్శి సుమతి వెంకటేశ్వరమ్మ భాగ్యలక్ష్మి జ్యోతి కవిత నిర్మల తదితరులు పాల్గొన్నారు

పశు వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

వనపర్తిరూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని విశ్వక్సేన గోశాలలో మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘా రెడ్డి పశువైద్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను మన భారతదేశంలో గోమాతగా పూజిస్తుంటామని, అటువంటి గోమాతకు సేవ చేసుకునే భాగ్యం పూర్వజన్మ సుకృతమని అన్నారు. వనపర్తిలో ఈ గోవులు ప్లాస్టిక్ పేపర్లను తింటూ అనేక ఆరోగ్యకర ఇబ్బందులు ఎదుర్కొంటున్నయని, దానికి గాను గోషాల నిర్వహకుడు సావిత్రి రామానుజాచార్యులు ఏర్పాటు చేసినటువంటి పశువైద్యశాల ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ ఎమ్మెల్యే మేఘారెడ్డిని ఆశీర్వదించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితమైన ప్రతి వ్యక్తి భవిష్యత్ బాగుంటుందని, ప్రజాసేవ ముసుగులో ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుజాత మధు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైని సస్పెండ్ చేసి..
ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

– గిరిజన సంఘంనాయకులు జాత్యనాయక్ గోపాల్ నాయక్

వనపర్తి రూరల్ : ఎస్సైని సస్పెండ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని వనపర్తి గిరిజన సంఘం నాయకులు జాత్యనాయక్ గోపాల్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా పోలేపల్లి పరిధిలో గల పాలెం తండాకు చెందిన సూర్య నాయక్ అనే వ్యక్తిని ఎస్సై సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్దల ఒత్తిడి వల్ల అకారణంగా కొట్టడం చేత దెబ్బలకు తట్టుకోలేక ఆయన మృతి చెందాడని వనపర్తి గిరిజన సంఘం నాయకులు జాత్యనాయక్ గోపాల్ నాయక్ సర్పంచ్ శ్రీను మురళి ,గౌడ నాయక్ మాజీ కౌన్సిలర్ రమేష్ లో తీవ్రంగా ఖండించారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వెళ్తే ప్రాణాలు తీస్తారా అని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒక గిరిజనని లాకప్ కావడానికి బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అన్నదమ్ముల మధ్య భూ వివాదం ఉన్నదానికి ఇరు వర్గాలను కూర్చోబెట్టి న్యాయం చేయాల్సిన ఎస్సై కాంగ్రెస్ పార్టీ నాయకుల వత్తిళ్ల కారణంగా కొట్టడం చేత అతను దెబ్బలకు తట్టుకోలేక మానసిక ఒత్తిడికి గురై మరణించాడని ఈ మరణానికి కారణమైన ఎస్సైను ఉద్యోగం నుండి డిస్మిస్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోమని టిఆర్ఎస్ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఏ చిన్న సంఘటన జరిగిన గగ్గోలు పెట్టే కాంగ్రెస్ నాయకులు ఏకంగా ఒక గిరిజనుని లాకప్‌డెత్ చేస్తే కేవలం సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. మృతి చెందిన సూర్య నాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయంతో పాటు ఐదు ఎకరాల భూమి, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఇలాంటి దాడులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ ,బాబు నాయక్ , గోవిందు పాల్గొన్నారు.

ప్రచారం మీద ఉన్న ధ్యాస.. ప్రజాసేవ మీద లేదు

• బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పల్సర్ రమేష్ గౌడ్ , మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్

వనపర్తి రూరల్ : కాంగ్రెస్ పార్టీకి ప్రచారం మీద ఉన్న ధ్యాస.. ప్రజాసేవ మీద లేదని బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పల్సర్ రమేష్ గౌడ్ , మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్‌లు అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి, కలెక్టర్ ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం లో ఏ మాత్రం కొత్తదనం లేకపోగా, దానిపై స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రూ.15 లక్షలతో కూడిన ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తానని చెప్పారని , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ఐదు లక్షలు పీఎం ఆయుష్మాన్ భవ క్రింద ఇస్తున్న ఐదు లక్షల కలిపి పది లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారని అన్నారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం కేంద్రం ఇచ్చే ఆయుష్మాన్ భారత్ పథకం కంటే కేసీఆర్ ఆరోగ్యశ్రీతోనే మన రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. దీనికి తోడు సీఎం సహాయనిధి ఇస్తూ తోడ్పడిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆ గ్యారెంటీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ కోట్ల వెంకటేష్ కే లక్ష్మీనారాయణ కౌన్సిలర్ దేవర్ల నరసింహ ఆగుపోకు కుమార్ యుగంధర్ రెడ్డి బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు



ఆర్టీసీ బస్సు పున:ప్రారంభం

వీపనగండ్ల : ఉమ్మడి మండలంలోని బెక్కం ,గూడెం కొల్లాపూర్ కు పెబ్బేరుకు వెళ్లే ఆర్టీసీ బస్సు మంగళవారం పున:ప్రారంభమైంది. గతం కొన్ని నెలల కింద నుంచి నిలిచిపోవడం దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్న విషయంపై అనేకసార్లు ఆర్టీసీ అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని , రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్లారు. దీంతో వెంటనే మంత్రి స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. దీంతో బస్సు సౌకర్యం కల్పించిన మంత్రికి గ్రామ కార్యకర్తలు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందు, వెంకటయ్య ఈశ్వరయ్య ,బిచ్చన్న ,సతీష్ యాదవ్, చిన్న కురుమయ్య ,బత్తులనారాయణ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం | డిసెంబర్ 13, 2023 | www.navatelangana.com

భారీగా నిషేధిత నల్లబెల్లం పట్టివేత

- అదుపులో నిందితుడు హనుమంతు
- ఎక్సైజ్ సిఐ కృష్ణ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అక్రమంగా కలిగి ఉన్న నాటు సారా తయారీకి ఉపయోగించే నిషేధిత 600 కిలోల నల్లబెల్లమును, 100 కిలోల ఆలమును జప్తు చేసి నిందితుడు హనుమంతుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ శాఖ సీఐ కృష్ణ మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం నందు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నాడు నిర్వహించిన రూటు వాచ్ లో అచ్చంపేట తాలూకా పరిధిలోనీ చౌటపల్లి తండాలో అక్రమంగా నిల్వ ఉంచిన 600 కిలోల నల్ల బెల్లం మరియు 100 కిలోల ఆలమును పట్టుకోవడం జరిగిందని అన్నారు. నిందితుడు హనుమంతుడునీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ కృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన నాటు సారాను కలిగి ఉన్న, టయానికి ఉపయోగించే నల్ల బెల్లం అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని, శిక్షలు తీవ్రంగా ఉంటాయని, ఎవరు కూడా ఇలాంటి ఘటనలకు పాల్పడి తమ జీవితాలను చేజేతులారా నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్లు బాలరాజు, సతీష్ కుమార్, సిబ్బంది ఆసిఫ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

ఈనెల 13 నుండి నారాయణపేట జిల్లాలో నిర్వహించబడు 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంటులలో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి ముగ్గురు విద్యార్థులు కని మొల్లి, శ్రీవల్లి, నవీన్ ఆక్స్ఫర్డ్ స్కూల్, లింగోటం నుంచి ఎంపిక కావడం జరిగిందని ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ ఈ. శేఖర్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో హర్షం చేశారు. విద్యార్థులను మరియు కోచ్ చక్రపానీలను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం. గోవిందరాజు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు జిల్లా ఎస్పీసీ సెక్రెటరీ ప్రసాద్ గౌడ్ కూడా విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ ఈ. శేఖర్ తెలిపారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ - వంగూరు

కాంగ్రెస్ ప్రభుత్వంలో అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను మంగళవారం వంగూరు చారకొండ వివిధ మండలాల ఎంపీడీవోలు మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ పక్షపాతం లేకుండా బాధ్యతాయుతంగా తమ విధులు తాము నిర్వర్తించుకుంటూ పోతే ముందుకు సాగవచ్చు అని సూచించారు. ప్రజా సమస్యలపై నిజాయితీగా పరిష్కరించినట్లయితే ప్రజల మన్ననలు పొందుతే చాలు అని అన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనలు



నవతెలంగాణ - ఉప్పునుంతల

అచ్చంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా వంశీకృష్ణను ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం వంశీకృష్ణ స్వగృహమున కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, వెల్టూరు గ్రామ మాజీ సర్పంచులు లింగమయ్య, వేణుగోపాల్ రెడ్డి, భూషిరాజు, గణేషులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు రైతు మృతి

నవతెలంగాణ -బల్మూరు



విద్యుత్ షాక్కు గురై రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మైలారం గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కానమోని వెంకటేశ్వర్లు (52) మంగళవారం ఉదయం తన వ్యవసాయ పొలంలో పనులకు వెళ్లి బోరు మోటారు సరి చేస్తుండగా విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయమై బల్మూరు ఎస్సై శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య కూతురు ఉన్నారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి



నవతెలంగాణ - కందనూలు

కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ జన్మదినోత్సవ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 179 మంది కుచుకుళ్ల దామోదర్ రెడ్డి అభిమానులు రక్తదానం చేశారు. కుచుకుళ్ల రాజేష్ రెడ్డి ఎమ్మెల్యే రక్తాదనం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ గారు , సెక్రటరీ రమేష్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీధర్, జిల్లా యూత్ కన్వీనర్ కుమార్, మేనేజింగ్ కమిటి సభ్యులు కృష్ణారావు, మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలకు విద్యార్థులు హాజరు.. ఉపాధ్యాయులు డుమ్మా..!

చెంచు,గిరిజన విద్యారులందరికీ వసతి తో పాటు ప్రాధమిక విద్య ను అందించటానికి గిరిజన సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేశారు. అధికారుల పరయవేక్షణ లేక పోవడంతో హెడ్మాస్టర్ లు ఇష్టానుసాంగా నిర్వహిస్తూన్నారు. మంగళ వారం నవతెలంగాణ అటవీ ప్రాంతంలోని లింగాల మండలం అప్పాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించడం జరిగింది. అనేక సమస్యలు, విషయాలు వెలుగులోకి వచ్చాయి.

- గిరిజన ఆశ్రమ పాఠశాలలో అధ్వాన పరిస్థితి.
- అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే.

నవతెలంగాణ- అచ్చంపేట /అచ్చంపేట రూరల్

లింగాల మండలం అప్పాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1.నుంచి 5.తరగతులలో 56. మంది విద్యార్థులకు 32. మంది విద్యార్థులు వచ్చారు. నలుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. మంగళ వారం ఒక్కరూ కూడా విధులకు హాజరు.కాలేదు.. డైలీ వైజ్ కార్మికుడు లింగయ్య విద్యారలకు మధ్యాహ్నం భోజనం పెట్టారు. వారంలో మూడు రోజులు మాత్రమే చదువు చెపుతున్నారని తెలుస్తుంది. ఉపాధ్యాయులు వంతుల వారీగా హాజరు అవుతున్నారని చెంచులు తెలుపుతున్నారు. గత10.రోజులుగా గుడ్లు పండ్లు పెట్టడం లేదు. విద్యారులకు బెడ్ పరుపులు ఇవ్వకుండా నిరుపయోగంగా ఉన్నాయి. సోలార్ పలకలు పనిచేయక పోతే నీటి కోసం అవస్థలు పడుతున్నారు. మరుగుదొడ్లు లేవు, టాయిలెట్లు లేవు ఒకటికి రెండు విద్యార్థులు అడవిలోకి వెళుతున్నారు. వంటగది పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయి.గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి విద్యార్థులకు విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని,విధులను నిర్లక్ష్యం చేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.







విధులను నిర్లక్ష్యం చేస్తున్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి.

అప్పాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఉపాధ్యాయులు విధులకు హాజరుకాకుండా డుమ్మా కొడుతున్న వారిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయాలి. గిరిజనుల విద్యను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు.

శంకర్ నాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి .

ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నరసింహుడి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచు కుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. తిమ్మాజీపేట మండల పరిధిలోని అప్పాజీపల్లి శివారులో నరసన్నగుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఎమ్మెల్సీ కూచుకుల్లా దామోదర్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నరసింహుడి ని మహాలక్ష్మి అందాలమ్మ దేవత మూర్తులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఆలయ ఆవరణలోని పరిసరాలను పరిశీలించి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి కావలసిన



వసతులు ఏర్పాటు చేయించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు అలాగే పురోహితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ధ్వజస్తంభం ధర 101 టెంకాయలు కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మల్లయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి ప్రధాన కార్యదర్శి మాధవులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉస్మాన్ అబ్దుల్ రాహు పు లక్ష్మీనారాయణ దేవస్థానం చిలుక సురేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఎల్లారెడ్డి వెంకటయ్య చంద్రమౌళి హర్షవర్ధన్ రెడ్డి దామోదర్ రెడ్డి శ్రావణ్ కుమార్ రెడ్డి బంగారయ్య మోహన్ రెడ్డి అశోక్ రెడ్డి వరుణ్ కుమార్ అనంత చారి మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- కిసాన్ మోర్చా నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ

నవతెలంగాణ- కందనూలు

రైతు వ్యతిరేక చట్టాలు ఉపసంహరించుకున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు రాసి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వెంటనే హామీలు అమలుకై సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు జిల్లా కలెక్టర్ ద్వారా వినతి పత్రం పంపడం జరిగింతీ. మంగళవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సూపరిండెంట్ కు సంయుక్త కిసాన్ మోర్చా నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాసులు కో కన్వీనర్ కృష్ణాజ లో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చిన సందర్భంగా రైతు ఉద్యమానికి తల్లోకి చట్టాలను



వాపోది తీసుకునే సందర్భంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ రాతపూర్వకంగా హామీలను ఇవ్వడం జరిగిందని అట్టి హామీలు మూడేళ్లు గడుస్తున్నా అమలు చేయకపోలేదని వెంటనే రాష్ట్రపతి జోక్యం చేసుకొని అట్టి హామీలను అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సూచించాలని వారు డిమాండ్ చేశారు హామీల్లో భాగంగా ఢిల్లీ చుట్టుపక్కల రైతులు వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టిన కారణంగా వేల మందిపై పెట్టిన క్రిమినల్ కేసులను ఎత్తివేయాలని అకారణంగా రైతులను జర్నలిస్టులను కారుతో తొక్కి చంపిన కేంద్ర సహాయ మంత్రి కుమారునిపై చర్యలు తీసుకోవాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారంగా రైతులకు పంటలకు 50% కలిపి మద్దతు ధర నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేయాలని రైతు చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన రైతు సంఘాల నేతలపై రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని విద్యుత్తు సవరణ చట్టాన్ని నిలిపివేయాలని మొదలగు డిమాండ్లు కేంద్ర ప్రభుత్వానికి పెట్టిన సందర్భంగా వీటిని అమలు చేస్తామని కేంద్రంలోని బీజే ప్రభుత్వం రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా నిర్లక్ష్యం చేస్తుందని తక్షణమే రాష్ట్రపతి జోక్యం చేసుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి సూచించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు గోపాస్ లక్ష్మణ్ నందిపేట భాస్కర్ వి రవీందర్ ను పాల్గొన్నారు

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె



నవతెలంగాణ అచ్చంపేట

గ్రామీణ డాక్ సేవకుల సమస్యల పరిష్కరించాలి డిమాండ్ చేస్తూ... మంగళవారం అచ్చంపేట పోస్ట్ ఆఫీస్ ముందు తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు వెంకటయ్య మాట్లాడారు.. గ్రామీణ బ్యాంక్ సేవక్ ల జేఏసీ దేశవ్యాప్తంగా పిలుపు నిచ్చారు. అందులో భాగంగానే అచ్చంపేటలో నిరవధిక సమ్మె చేశామన్నారు. సీనియర్ జీడిఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, జీడీస్ లకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పెయిడ్ లీవ్ 180 రోజుల వరకు దాచుకొనీ నగదుగా మార్చుకునే అవకాశం కల్పించాలన్నారు ఈ సమ్మెలో తపాల ఉద్యోగులు కిష్టయ్య గౌడ్, నవీన్ , రఘు సోమల నాయక్, వినోద్ సేవ్య గంగ,అంజి, జానీ తదితరున్నారు

తెలకపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో తపాలాశాఖలో పనిచేస్తున్న జీడిఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా జీడిఎస్ జె సి ఏ ఆధ్వర్యం లో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మొదటి రోజు మంగళ వారం స్థానిక ఉప తపాల కార్యా ల యం ముందు గ్రామీణ తపా లా ఉద్యోగులు విధులు బహిష్కరించారు .కార్యక్రమంలో ఏఐజీడి ఎస్‌యు తెలంగాణ సర్కిల్ ఉపా ధ్యక్షుడు జి శంకరయ్య



బీపీయం లు రాములు రమాదేవి, వెంకటమ్మ ,మౌనిక, శ్రీలత, నఫీజ్ బేగం, మల్లేష్, శివకుమార్, నర్సింహ్మాస్వామి, శివ, ఏబిపియం లు రాములు, మనోహర్, బాల్ చెన్నయ్య కృష్ణయ్య, శ్రీధర్ ,శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామికి అభిషేకం

నవతెలంగాణ-తెలకపల్లి

కోరిన వారికి కొంగు బంగారంగా తమ కోరికలను తీర్చుతున్న మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి విగ్రహానికి మంగళవారం హనుమాన్ మాలా ధారణ స్వాములు భజన కీర్తనలతో హనుమాన్ నామస్మరణంతో అంగరంగ వైభవంగా చండూర అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గురు స్వామి రాజు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక, సహకార భక్తి భావాలను కలి ఉండాలని అప్పుడే శాంతియుత సహజీవనం ఏర్పడుతుందని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక మంలో గురు స్వాములు స్వామి, భాష మౌని రమేష్, సురేందర్ గౌడ్, భారీగారీ రమేష్, కార్తీక్, అనిల్, హనుమాన్, స్వాములు పాల్గొన్నారు.



విద్యార్థి ప్రతిభకు అభినంధనలు



నవతెలంగాణ- వంగూరు

67 ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా అండర్ 14 ఇయర్స్ బాలురు వాలీబాల్ టోర్నమెంట్లో నాగర్ కర్నూల్ బాలికల జట్టు ఫైనల్ లో మహబూబ్నగర్ పై హెూరాహెూరీగా పోరాడి మంచి ప్రతిభను కనబరిచి ద్వితీయ బహుమతిని సాధించినది . నారాయణపేట జిల్లాలో ఈనెల 13 నుంచి జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు నాగర్ కర్నూలు జిల్లా నుంచి ముగ్గురు కనిమొల్లి , శ్రీవల్లి , వంగూరు మండలానికి చెందిన పరికి నవీన్ ఎంపిక కావడం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం.గోవిందరాజు జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పాండు, జిల్లా ఎస్‌పిసి సెక్రెటరీ ప్రసాద్ గౌడ్ ,జేపీ నాగర్ పాఠశాల ప్రిన్సిపాల్ ధనం,పిడి శంశిలాలి, పిటి రాజేందర్ నాయక్, కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఎమ్మెల్సీ కూచికుల్లా దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం తిమ్మాజిపేటలో ఘనంగా నిర్వహించారు. తిమ్మాజిపేటతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తిమ్మాజిపేటకు చేరుకున్నారు.మండల కేంద్రం తిమ్మాజిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కూచుకుల్లా దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా నాయకులు కార్యకర్తలు కేక్ ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కార్యకర్తలకు కేక్ పంచిపెట్టారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి ఈ సందర్భంగా నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి ఎంపిటిసి సభ్యురాలు లీలావతి సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్ మహమ్మద్ ఉస్మాన్ కార్యదర్శి మాధవులు నాయకులు లక్ష్మీనారాయణ అబ్దుల్ రవుఫ్ దేవ స్వామి లింగం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వరుణ్ కుమార్ బుచ్చిరెడ్డి జంగీరెడ్డి జంగయ్య రాఘవేందర్ బద్దు తదితరులు పాల్గొన్నారు.

కలకుర్తి అభివృద్ధి కి దిక్సూచి కసిరెడ్డి..

- కాంగ్రెస్ నాయకులు సిద్ధగొని రమేష్ గౌడ్

నవ తెలంగాణ- వెల్దండ



కలకుర్తి ప్రాంత అభివృద్ధి కి దిక్సూచి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం నవతెలంగాణతో మాట్లాడుతూ.. కల్వకుర్తి నియో జకవర్గం ఒక సిద్ధిపేట, సిరిసిల్ల లాగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు . కాంగ్రెస్ పార్టీ ద్వార నే బడుగు లకు బలహీన వర్గాలకు న్యాయం జరుగు తుందన్నారు. అట్లాగే అచ్చంపేట , కల్వకుర్తి ఎమ్మెల్యేల గెలుపుకు రాత్రి పగలు కష్టపడి పనిచేసిన కల్వకుర్తి బిసి ముద్దుబిడ్డ ఠాగూర్ బాలా సింగ్ ను గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని రమేష్ గౌడ్ కోరారు.

బ్యాంక్ సేవలపై విద్యార్థులకు అవగాహన



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం యూనియన్ బాంక్ ను సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బాలరాం విద్యార్థులతో మాట్లాడుతూ ఖాతా తెరవటం , డబ్బులను జమ చేయట, తీసుకొనుట, చెక్‌లు, ఏటీఎంలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మీ ఇంట్లో నున్న పెద్ద వాళ్లకు కూడా బ్యాంక్‌సేవలపై వివరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణ గౌడ్ ఉపాధ్యాయులు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ..

పర్యాటక శాఖ మంత్రి సమీక్షలో అధికారుల గైర్హాజరు



ధరూర్ : జిల్లా సమీకృత భవన సముదాయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఈ సమావేశంలో మంత్రితో పాటు కలెక్టర్ క్రాంతి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జెడ్పీ చైర్ పర్సన్ సరిత, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తదితరులు హాజరయ్యారు. జిల్లా అధికారులు అందరూ హాజరు కావాల్సి ఉండగా పర్యాటక శాఖ మంత్రి సమీక్షకు పర్యాటక శాఖ అధికారులు హాజరుకాకపోవడం విశేషం. అధికారులు హాజరుకాకపోగా సెనగలు తిని చేతులు దులుపుకున్నట్టు హరిత హెూటల్ మేనేజర్ ను సమీక్షా సమావేశంకు పూర్తి వివరాలు రాసి పంపించడంతో మంత్రి మీరెవరు అని అడగడంతో పూర్తి తతంగం బయటపడింది. మంత్రి శాఖకు సంబంధించిన అధికారుల జాడే లేకపోవడంతో అక్కడికి వచ్చిన అధికారులంతా చూస్తు విస్తుపోయారు. సమీక్షకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటారా? లేక చూసి చూడనట్టు వ్యవహరిస్తారా? అనేది వేచి చూడాల్సిందేనని కొందరూ జిల్లా అధికారులు అన్నారు.

కోయిల్ సాగర్ నీటిని విడుదల చేయండి

• దేవరకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు



నారాయణపేటటౌన్ : దేవరకద్ర, నారాయణపేట నియోజకవర్గ పరిధిలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగు చేసుకుంటున్న రైతులకు యాసంగి సీజన్ లో కోయిల్ సాగర్ ప్రాజెక్టు ద్వారా రైతులకు సరిపడా సాగునీటిని వెంటనే విడుదల చేయాలని నారాయణపేట,దేవరకద్ర ఎమ్మెల్యేలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డిలు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ రవిని కోరారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ను దేవరకద్ర, నారాయణపేట ఎమ్మెల్యేలు కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగు నీరందక ఇబ్బందులు పడుతున్న రైతుల ఇక్కట్లను గుర్తించి కోయిల్ సాగర్ ప్రాజెక్టు పరిధిలో వ్యవసాయం చేసుకుంటున్న రైతుల కష్టాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రైతులు సాగునీరు లేక ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో రైతులకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు ద్వారా నీటిని అందిస్తామని, కోయిల్ సాగర్ ద్వారా సరిపడ సాగునీరు రైతులకు అందకపోతే, అవసరమైతే జూరాల బ్యాక్ వాటర్ ద్వారా సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అంతకుముందు నూతన ఎమ్మెల్యేలుగా ఎన్నికైన జి.మధుసూదన్ రెడ్డి , డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డిలకు పూల మొక్కల అందించి స్వాగతం పలికారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు .. జాజాపూర్ విద్యార్థులు ఎంపిక



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నిడ్జింతలో తేదీ 11 డిసెంబర్ రోజున జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి 67వ ఎస్జిఎఫ్ అండర్ -14 వాలీబాల్ టోర్నమెంట్ కం సెలక్షన్ పోటీల్లో జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిజి కనకప్ప తెలిపారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు 8వ తరగతి మానస, 8వ తరగతి అఖిల్, 9వ తరగతి ఆదిత్య ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని , విద్యార్థులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ప్రతి ఆటలో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం హెచ్. భాను ప్రకాష్, లక్ష్మణ్, నిర్మల, శిరీష, సురేఖ, విజయ్ కుమార్, మధుసూదన్ రావు, సాయి కృష్ణ, వెంకటేష్ ,ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

• షీ టీమ్ బృందం పోలీసులు



నారాయణపేటటౌన్ : అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలనిషీ టీమ్ బృందం పోలీసులు అన్నారు. మంగళవారం ఎస్పీ ఏగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో ప్రయాణికులకు, విద్యార్థులకు షీ టీం పోలీసులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలు, కొత్త వ్యక్తులు ఏమైనా తినుబండారు ఇస్తే తీసుకోరాధని, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు ఏ ఎస్ ఐ శ్రీ దేవి మాట్లాడుతూ విలువైన వస్తువులను, బ్యాగ్‌లను జాగ్రత్త చూసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. బస్టాండ్ నుంచి విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో అమ్మాయిలను వేధించిన, ఏమైన ఇబ్బందిలకు గురిచేసిన షీ టీమ్ పోలీసు నెంబర్ 8712670398 కాల్ చేయలని, లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు ఏఎస్ఐ శ్రీ దేవి, బాలరాజు,పీసీ హనుమంతు, సమిన, లయక్ , ప్రయాణికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను గౌరవించాలి

• ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి

ఊట్కూర్ : బాలల హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, బాలల హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయ కార్యకర్త నర్సిములు అన్నారు. మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బాలల బాలహక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, దేశాభివృద్ధికి పిల్లల ప్రాముఖ్యం ఎనలేనిది అని అన్నారు. 1098 ను ఉపయోగించుకునే విధానం , అలాగే విద్యాహక్కు చట్టం 2009, బాలకార్మిక నిషేధ చట్టం 1986పై బాల్య వివాహ నిషేద చట్టం 2006పై వివరించారు. అనంతరం కేస్ వర్కర్ అభిషేక్ మాట్లాడుతూ బాలల హక్కులు, మహిళాశిశు సంక్షేమ శాఖ కల్పించే సదుపాయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, సునీత,సలాం,లియాకత్,సుజాత,ఆంజనేయులు,శ్రీనివాస్‌విద్యార్థులు పాల్గొన్నారు.



ఓటర్ జాబితా సవరణకు..
రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటర్ జాబితా సవరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నారాయణపేట జిల్లాకు చెందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. 2023కు సార్వత్రిక ఎన్నికల తర్వాత ఈ సీఐ ఉపయోగించాల్సిన ఎన్నికలలో ఏకరూ పతను తీసుకురావడానికి వచ్చే ఏడాది జరగనున్న పార్లమెంట్ సాధారణ ఎన్నికల కోసం ఎన్‌రోల్ చేయని అర్హులైన వ్యక్తులు అన్ని అర్హత తేదీలకు (జనవరి,1 ఏప్రిల్, 1 జూలై 1) సూచనలతో ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడానికి తదుపరి అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఓటర్ల జాబితాల ప్రత్యేక సారాంశ సవరణను నిర్వహిం చేందుకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా సూచించడానికి షెడ్యూల్‌ను ప్రకటించిందని అన్నారు. పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ, విభాగాల ఏర్పాటు, ప్రీ-రివిజన్ కార్యకలాపాలు, ఎలక్టోరల్ రోల్, ఇపి ఐ సి ఎస్ లోని వ్యత్యాసాల తొలగింపు, అవసరమైన చోట, రోల్‌లోని స్పెసిఫికేషన్, నాన్-హ్యూమన్ ఇమేజ్‌లను కాకుండా అస్పష్టమైన, పేలవమైన నాణ్యత గల ఛాయాచిత్రాలను భర్తీ చేయడం ద్వారా మంచి నాణ్యతగల ఛాయాచిత్రాలను నిర్ధారిస్తూ చిత్రనాణ్యతను మెరుగుపరచడం జరుగుతుందని అన్నారు. సెక్షన్పార్ట్‌లను రీకాస్టింగ్ చేయడంతో పాటు పోలింగ్ స్టేషన్‌ల సెక్షన్ పార్ట్ బౌండరీ లొకేషన్ యొక్క ప్రతిపాదిత పునర్నిర్మాణాన్ని ఖరారు చేయడం, పోలింగ్ స్టేషన్‌ల జాబితా ఆమోదం చేయడం జరుగుతుందని అన్నారు. నియంత్రణ పట్టిక నవీకరించి ఫార్మాట్ 1 నుంచి 8 వరకు తయారీ కి 01.01.2024ను అర్హత తేదీగా సూచిస్తూ సప్లిమెంట్స్ ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ రోల్‌ల తయారీ చేయడం జరుగుతుందన్నారు. వచ్చేనెల 6న డ్రాఫ్ట్ లిస్ట్‌ను ప్రచురించడం జరుగుతుందని సూచించారు. జనవరి 6 నుంచి 22 వరకు18 రాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ప్రత్యేకంగా రెండు రోజులు బీ ఎల్ ఓ లు అందు బాటులో ఉంటారని చెప్పారు.అయితే ఇటీవల జరి గిన అసెంబ్లీ ఎన్నికలలో తమకు ఓటు హక్కు రాలేదని ఫిర్యాదు లేం రాలేదన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో వందేళ్ల వయస్సు దాటిన ఓటర్లు 150 మంది ఉన్నట్లు గుర్తిం చామని, మరోసారి చెక్ చేసి వారిని నిర్ధారిస్తామన్నారు.కొత్త పోలింగ్ కేంద్రాల అవస రమైతే తన దృష్టికి తీసుకురావాలని, అయితే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. 1500 ఓటర్ల కంటే ఎక్కువ మంది ఉంటే కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అయితే నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల పరిధిలో 12 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం పరిశీలన కొనసాగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల తుది జాబితా ప్రచురణ కూడా ఓటర్ నమోదు కోసం చాలా దరఖాస్తులు వచ్చాయని, అలా వస్తే కొంత ఇబ్బంది కలుగు తుందన్నారు. ఈ సారి జాబితాలో చనిపోయిన వారి పేర్లను జాబితా నుంచి తొలగిస్తా మన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 వరకు 18 సంవత్స రాల నిండిన యువతీ యువతీ, యువకులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని సూచించారు. వచ్చేనెల జనవరి 6 నుంచి ప్రతి బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త ఓటర్ నమోదు కు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. చివరగా ఫిబ్రవరి 8న పూర్తిగా సవరించిన తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్ కుమార్, ఆర్డీవో రాంచందర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

నారాయణపేట జిల్లాలో కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం నారాయణపేట కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉద్యానవన శాఖ, నాబార్డ్ , రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే తొలిసారిగా నారాయణపేట జిల్లాలో కూరగాయల, పండ్ల ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు జిల్లాలో పది ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా మాట్లాడుతూ ఉద్యాన ఉత్పత్తిదారుల సంఘం తరఫున రైతులు బృందంగా ఏర్పడి కూరగాయల, పండ్ల ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని, రైతుల భాగస్వామ్యంతో పాటు నాబార్డు ద్వారా రుణ సౌకర్యం కూడా పొందవచ్చని కలెక్టర్‌కు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో కొల్లాపూర్ మామిడి పండ్లకు విదేశాల్లో భారీగా డిమాండ్ ఉందని, నారాయణపేట జిల్లాలో కూరగాయల, పండ్ల ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తే మార్కెటింగ్, విదే శాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా జిల్లాలో కూరగాయల, పండ్ల ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు కోసం అవసరమైన, అనువైన పది ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వెంటనే గుర్తించాలని ఆర్డీవో రామచందర్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు.. దామరగిద్ద, మాగనూరు మండలాల పరిధిలో ప్రభుత్వం స్థలాన్ని సేకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్, నాబార్డ్ అధికారి నిఖిల్, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

మూడు విప్లవ పార్టీల విలీనం

• సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు



నారాయణపేటటౌన్ : పీసీసీ సీపీఐ (ఎం.ఎల్), సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా , సీపీఐ (యం.ఎల్) రెవెల్యూషనరీ ఇన్షియేటివ్ భారతదేశంలో మూడు విప్లవ పార్టీల విలీనం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్ లో జిల్లా సభ నిర్వహించారు. ఈ సభకు సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించగా ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో పనిచేస్తున్న మూడు విప్లవ సంస్థల ఐక్యతా చర్చలు జనవరి 2023లో ప్రారంభమయ్యాయని, వాటి కొనసాగింపుగా 2023 నవంబర్ 28, 29, 30 తేదీలలో కలకత్తాలో సమావేశమై మూడు సంస్థల ఐక్యతకు సంబంధించిన విధి విధానాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. భారత విప్లవోద్యమంనకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను సమగ్రంగా చర్చించి సిద్ధాంతపరమైన, రాజకీయ , నిర్మాణపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ పంథా నిబంధనావళిని రూపొందించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత నిర్దిష్టమైన పరిస్థితులలో మూడు సంస్థలు కలిసి ఒకే పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడాలని భావించారని తెలిపారు. అఖిల భారత ఐక్యతా మహాసభ (యూనిటి కాన్ఫరెన్స్) 2024 మార్చి 3, 4, 5వ తేదీలలో తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో నిర్వ ఇస్తున్నట్లు తెలిపారు. మార్చి 3న భారీ ర్యాలీ నిర్వహించి, అత్యధిక మందితో అతిపెద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలో మూడు పార్టీల కేంద్ర కమిటీ నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారన్నారు. ఈ సభా ప్రాంగణానికి అభిమాన నాయకులైన సంతోష్ రాణా, రవన్న పేర్లు పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2024 మార్చి 4, 5వ తేదీలలో 14 రాష్ట్రాల నుంచి ఈ మూడు సంస్థలకు చెందిన 300 మంది ప్రతినిధులు హాజరై పార్టీ కార్యక్రమం, పంథా నిబంధనావళి, రాజకీయ తీర్మాణంకు సంబంధించిన డ్రాఫ్టును ఫైనల్ చేస్తారని అన్నారు. ఉమ్మడిగా పార్టీ పేరును, కేంద్ర కమిటీని నిర్ణయిస్తున్నట్లు సూచించారు. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ముందుకు తీసుకొని పోవుటకు , కార్పోరేట్, ఫాసిస్టు, ఆర్ఎస్ఎస్, బీజేపీలను ఓడించేందుకు వీలుగా దేశంలోని ఒకే విప్లవ కమ్యూనిస్టు పార్టీగా అవతరించడానికి జరుగుతున్న ఈ ప్రయత్నంలో భాగస్వాములు కావాలని అన్ని కమ్యూనిస్టు విప్లవకర శక్తులను, వ్యక్తులను ఈ ఆర్గనైజింగ్ తరఫున కమిటి కోరుతున్నట్లు తెలిపారు. ఈ సభలో కేజీ రామచందర్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు కృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డివిజన్ కార్యదర్శి కే కాశీనాథ్, పార్టీ జిల్లా నాయకులు సలీం, కాలేశ్వర్,యాదగిరి, జయలక్ష్మి, రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జూపల్లికి శుభాకాంక్షలు

గట్టు : మంత్రి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం గద్వాలకు వచ్చిన సందర్భంగా గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నారాయణపేటటౌన్ : నారాయణపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ ఆలయాల్లో మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, డాక్టర్ విశ్వజిత్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. నారాయణపేట మండలంలోని లోకపల్లి లక్ష్మమ్మ దేవాలయం, లింగంపల్లి ఎల్లమ్మ దేవతకు, తిరుమల దేవుని పల్లిలో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, ప్రత్యేక పూజలుచేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఇంటి ఇలవేల్పు అయినా చిన్న రాజమూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. నారాయణపేట పట్టణంలోని అమరేశ్వర దేవాలయంలో శివలింగానికి అభిషేకంతోపాటు మెట్టుగడ్డ అభయ్ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. నారాయణపేట మండలంలోని జాజాపూర్‌లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో,సర్పంచ్ సుగందమ్మ,ఎంపిటిసి శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సదాశివారెడ్డి, కోట్ల జగన్ మోహన్ రెడ్డి,బండి వేణుగోపాల్, కోట్ల రవీందర్ రెడ్డి, ఎండి గౌస్, జనార్దన్ గౌడ్, బీమ్ ప్రకాష్,అఖిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి,వెంకటయ్య, కోళ్ల నర్సిములు,నీలి రాములు,బండి గోపాల్ రెడ్డి,బండి ఆనంద్,కురువ మనోజ్, మసి పవన్ డి ఎం అండ్ హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

చదువుపై విద్యార్థులు శ్రద్ధ కనబర్చాలి : ఏఎస్ఐ



నారాయణపేటటౌన్ : విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబర్చాలని ఏఎస్ఐ ఆంజనేయులు సూచించారు. మంగళవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు..నారాయణపేట సోషల్ వెల్ఫేర్ స్కూల్, కళాశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు,చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ఐ మా ట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుపై శ్రద్ధ కనబరిచి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.స్కూల్లో, కాలేజీలలో, బస్టాప్‌లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లూ అయితే వెంటనే పోలీ సులకు లేదా డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, వేదింపులకు గురిచేసిన తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృథా చేసుకోవడం జరుగుతుందని అన్నారు. సమయని వృథా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు.విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని సాధించాలని ఆకాంక్షించారు. చదువులో రాణించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాం క్షించారు. ప్రతి విద్యార్థి క్రీడలపై దృష్టి సారిం చాలని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో నైపుణ్యం కనబరచాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్ర మంలో జీసీడీఓ పద్మ నళిని, ప్రిన్సిపాల్స్ దేవసేన, శ్వేతజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసు కళా బృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కల్యాణి, నాయక్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

• బల్గేరా యు వకుడు కొమ్ముల ప్రవీణ్‌రాజ్

గట్టు : గద్వాల నుంచి గట్టుకు దారిలో రాత్రిపూట బస్సును బల్గేరా వరకు పొడిగించాలని, జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు వెళ్లేలా చూడాలని బల్గేరా యువకుడు కొమ్ముల ప్రవీణ్ రాజ్ కోరారు. మంగళవారం గద్వాల నుంచి గట్టుకు నైట్ అవుట్ బస్సును బల్గేరా వరకు పొడిగించాలని కోరుతూ డీఎంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాకు సరిపడా బస్సులు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతు న్నారని అన్నారు. గద్వాల జిల్లాకు 200 బస్సులను కొత్తగా మంజూరు చేసేలా ప్రభుత్వానికి ప్రపోజల్ పెట్టాలని పేర్కొన్నారు. గద్వాల జిల్లాలో ఉన్న ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జోగులాంబ గద్వాల జిల్లాలో చాలా గ్రామాలకు ప్రజలకు ప్రయాణించడానికి సరిపడ బస్సులు లేక టూ వీలర్, ప్రైవేట్ వాహ నాలను ఆశ్రయిస్తూ ప్రయాణాలు చేయడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బాబు, ప్రసాద్ డేవిడ్, బీఎస్పీ నాయకులు సునంద్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని పాతపాలెం శ్రీనివాస్‌గౌడ్ మాతృమూర్తి స్వర్గీయ దేవేంద్రమ్మ (80) స్వర్గ స్తులైంది. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీ దేవి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు జకీర్ శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, నబీ సాబ్, కృష్ణయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం


• మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఉట్కూర్‌లో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన అబ్దుల్ రషీద్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకం అందించి ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన అబ్దుల్ రషీద్ కుటుంబానికి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ స్థితిగతులను కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే ఇల్లు , పింఛన్ తోపాటు మండలంలో ఎక్కడైనా ఖాళీగా ఉన్న స్థానంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామన్నారు. ఎవరూ కూడా కుటుంబ సభ్యులు దిగులు చెందరాదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నూరుద్దీన్ , కాంగ్రెస్ మండల నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, లింగం మోహన్ రెడ్డి, కో క్కు శంకర్ , జలాల్, అబ్దుల్ రహిమాన్ (షబ్బు) తో పాటు స్థానిక కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు .



గోశాలను సందర్శించిన చైర్‌పర్సన్

నవతెలంగాణ-గండిపేట్



నార్సింగి మున్సిపాలిటీలోని కోకాపేట్‌లోని గోశాలను నార్సింగి చైర్‌పర్సన్ రేఖ యాదగిరి సందర్శించారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీలోని గోశాల నిర్వాహకుల ఆధ్వర్యంలో గోశాలను సందర్శిస్తూ గోవులకు పసుగ్రాసం అందించారు. గోమాతను ప్రతి ఒక్కరూ పూజించాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన తిక్కల కిష్టమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబానికి గ్రామ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి రూ. 3 వేలు ఆర్థికసాయం అందజేశారు. రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ హనుమాన్ దేవాలయ చైర్మన్ ముక్తాల నరసింహులుగౌడ్ మృతురాలి కుటుంబానికి రూ. 2 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య, మాజీ సర్పంచ్ రాములు, కాంగ్రెస్ నాయకులు చిన్న హరి మోహన్‌రెడ్డి, తిక్కల రమేష్, తిక్కల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన మాజీ సర్పంచ్, కార్పొరేటర్ రామ్

నవతెలంగాణ-గండిపేట్



అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా అవకాశం దక్కించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మాజీ సర్పంచ్ వి.ఆంజనేయులు, కాంగ్రెస్ కార్పొరేటర్ ముద్దం రాము ఘనంగా సన్మానించారు. మంత్రి పదవి రావడం పట్ల మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాక్షంలు తెలిపినట్టు తెలిపారు.

ఇప్పటికింతే..

- ముందు 'బంధు'.. తర్వాతే 'భరోసా'
- రైతు భరోసాపై మార్గదర్శకాలకు సమయంపట్టే అవకాశం
- శాసన సభ ఎన్నికలకు ముందు స్థితిని కొనసాగింపు
- ఐదెకరాల వరకు వేయనున్న రైతుబంధు డబ్బులు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రైతులకు ఈ యాసంగి సీజన్ పంటకు పెట్టుబడి సాయాన్ని గత ప్రభుత్వం అందజేసిన విధంగా అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాకు రూ.10 అందజేస్తున్న విషయం విధితమే. ఇక తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరాలకు రూ.15వేల చొప్పున అందజేస్తామని వాగ్దానం చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇక ఎకరాకు రూ.15వేల పెట్టుబడి సాయం వస్తుందని రైతులు ఆశగా ఉన్నారు. ఈ తరుణంలో సోమవారం వ్యవసాయశాఖపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించారు. రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేల చొప్పున అందజేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. రైతు భరోసాపై అసెంబ్లీలో చర్చించిన తరువాత పూర్తిస్థాయిలో మార్గదర్శకాలు రూపొందించాలని నిర్ణయించింది. అప్పటి వరకు ప్రస్తుత విధానంలోనే రైతుబంధు నిధులు పంపిణీ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు పాత పద్ధతి ప్రకారమే సాయం అందించనున్నారు.

అసెంబ్లీ సమావేశాల రైతు భరోసాకు మార్గదర్శకాలు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు భరోసా పెట్టుబడి కింద ఎకరానికి ఒక్కపంటకు రూ.7,500 చొప్పున రెండు పంటలకు రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఎన్నికల కోడ్‌తో ఆగిపోయిన రైతుబంధు సొమ్మును ఎన్నికల అనంతరం పెంచిన డబ్బుతో కలిసి వేస్తారని ఆశ పడ్డారు. కానీ ప్రభుత్వం అందుకు మార్గదర్శకాలు తయారీకి సమయం పట్టే అవకాశాలున్నాయని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో యాసంగి సీజన్‌కు సంబంధించి ఎకరాలకు రూ.5వేలు వేయాలని అధికారుకు ఆవేశించారు. ఇక అసెంబ్లీ సమావేశాల్లో పెట్టుబడిపై పరిమితి విధించి అందజేసేందుకే తాత్కాలికంగా పాత స్థితిని కొనసాగిస్తుందని రైతులంటున్నారు.

> రైతుబంధుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఎన్నికలకు ముందున్న స్థితినే కొనసాగించాలని నిర్ణయించింది. ఆ మేరకు డబ్బులు రైతు ఖాతాల్లో జమ చేయాలని అధికారులను ఆదేశించింది. అందుకు పరిమితిని విధించింది. రైతుభరోసాకు మార్గదర్శకాలు వెలుబడే వరకు సమయం పట్టే అవకాశం ఉంది. అందుకే రైతుబంధు కింద ఎకరాకు రూ.10వేలను అందజేయాలని నిర్ణయించింది. దాంతో రైతుబంధు విడుదలపై రైతులకు క్లారిటీ వచ్చింది.

ఇప్పటికింతే..

యాసంగీ సాగుకు రైతులకు పెట్టుబడి కింద రూ.5వేల చొప్పున విడుదల కానున్నాయి. ఇక ఐదెకరాలలోపు ఉన్న వారందరికీ రైతుబంధు వేయనున్నారు. వారం పది రోజుల్లో వారినాట్లు వేయనున్న రైతులకు ఉపశమనం కలిగింది. అయితే అంతకుమించి ఉన్న రైతులకు ఇంకా స్పష్టత రావడం లేదు. ఇటు వ్యవసాయాధికారులను వాకబ్ చేస్తున్నారు. తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రైతుబంధును దశల వారీగా వేస్తుందేమోనన్న ఆశతోనూ రైతులున్నారు. గత ప్రభుత్వం కూడా ముందుగా ఎకరా, తరువాత రెండెకరాలు, తరువాత మూడు, ఐదు ఎకరాల రైతులకు.. ఇలా విడదల వారీగా రైతుబంధును వారం రోజుల పాటూ రైతుల ఖాతాల్లో జమ చేస్తూ వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే విధంగా వేస్తుందోనన్న ఆశలో ఉన్నారు.

రెండు లక్షల మందికి ఉపశమనం..

రైతుబంధుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో జిల్లాలో సుమారు లక్షా 50వేల మంది రైతులకు ఉపశమనం కల్గించింది. గత ప్రభుత్వం భూమున్న ప్రతి రైతుకు రైతుబంధును అందజేసింది. 2018లో వానాకాలం సీజన్‌లో 2,47,694 మంది రైతులకు రూ.255.29 కోట్లను యాసంగిలో 2,21,116 మంది రైతులకు రూ.240,46 కోట్లు, 2019లో వానకాలం 2,30,155 మంది రైతులకు రూ.257.16 కోట్లు, యాసంగిలో 2,11,994 మంది రైతులకు రూ.208.96 కోట్లు, 2020 వానకాలంలో 2,69,077 మంది రైతులకు రూ.342.91 కోట్లు, యాసంగిలో 2,74,785 మంది రైతులకు రూ.344,36 కోట్లు, 2021 వానాకాలంలో 282,646 మంది రైతులకు రూ.343.96 కోట్లు, యాసంగిలో 2,93,599 మంది రైతులకు రూ.343.86 కోట్లు, 2022 వానా కాలంలో 3,04,167 మంది రైతులకు మూడు రూ.344.99 కోట్లు, యాసంగిలో 2,98,818 మంది రైతులకు రూ.336.51 కోట్లు, 2023 వానాకాలంలో 3,14,814 మంది రైతులకు రూ.319.18 కోట్ల చొప్పున రైతుబంధును అందజేశారు. అయితే ఐదెకరాల కలిగిన రైతులకు మాత్రమే రైతుబంధును వేస్తుందన్న ప్రచారంతో సుమారు లక్షా 50వేల మంది రైతులకు బంధు డబ్బులు జమ అయ్యే అవకాశాలున్నాయి. అంతకు మించి భూమి విస్తీర్ణం కలిగిన మరో లక్షకు పైగా ఉన్న రైతుల పట్ల ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.



పచ్చదనం పెంచేలా హరితహారం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామ పంచాయతీ నర్సరీ 2024 సంవత్సరానికి సరిపడే మొక్కలు నాటేందుకు నర్సరీ ఏర్పాటు చేసినట్టు సర్పంచ్ కాడెమోని శ్రీశైలం తెలిపారు. తెలంగాణలో పచ్చదనమే లక్ష్యంగా నర్సరీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కాడెమోని శ్రీశైలం, ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి, వార్డు సభ్యులు నర్సింహా, పంచాయతీ సెక్రటరీ జంగయ్య, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



డ్రయినేజీ పనులను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గండిపేట్

వట్టి నాగులపల్లి గ్రామంలోని ఆర్అండ్‌బి రహదారి మధ్యలో నిర్వహిస్తున్న అండర్ డ్రయినేజీ పనులను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నార్సింగి ఉపాధ్యక్షులు బాగ్యరి విష్ణువర్ధన్ మాట్లాడుతూ డ్రయినేజీ పనులను నాణ్యతగా చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ పరివేద రాజు, నాయకులు బక్కని సాయికుమార్, బెంజిమాన్వి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు



ప్రజల ఆశీర్వాదంతో ఓటమి ఎరుగని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-గండిపేట్

ప్రజా ఆశీర్వాదంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటమి ఎరగని ఎమ్మెల్యేగా ముద్ర వేసుకున్నారని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ వార్డు కార్పొరేటర్ కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో నాలుగవసారి గెలుపొందినందుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిరంతరం అందుబాటులో ఉంటారన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేగా మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు వారికి పూర్తిగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కిషోర్ రెడ్డి, నాయకులు మస్తాన్ షరీఫ్ రాగూర్ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

విజయోత్సవ సభను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ వీరేశం

నవతెలంగాణ-కేశంపేట

షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం వేముల్ నర్వ గ్రామంలో నేడు కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభను నిర్వహించనున్నట్టు మండల అధ్యక్షులు గూడ వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన కీర్తిశేషులు యాచారం శ్రీకాంత్ రెడ్డి జ్ఞాపకార్థంగా నిర్మించిన బస్ షెల్టరును ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఉదయం 8 గంటలకు బస్టాండ్ ప్రారంభంతోపాటు, నిర్వహించే విజయోత్సవ సభకు వేముల్ నర్వ గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి మహిళలు, యువకులు, యువజన సంఘాలతో పాటు కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

మౌలిక వసతులు కల్పించాలి

- అధికారులతో సమీక్షా సమావేశం
- మేయర్ మహేందర్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట



ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని మేయర్ మహేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్ వర్క్స్, వీధి దీపాల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు చేయాలని ఆదేశించారు. సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి త్వరగా పరిష్కరించాలని కోరారు. ఎలాంటి సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఈ యాదయ్య, ఏఈ రాజ్ కుమార్, ఆర్వో నిర్మల, వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు వైస్ ఎంపీపీ చేయూత

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ మండలంలోని పెద్దిరెడ్డి చెరువు తాండాకు చెందిన అయ్యప్ప స్వాములకు వైస్ ఎంపీపీ చేయూతనిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా అయ్యప్ప స్వాముల ఇరుముడి ఖర్చుల నిమిత్తం వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.30 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య, వార్డు సభ్యులు, నాయకులు శ్రీను, సేవ్య, గణేష్, కిషన్, కోటియా, రమేష్, మునేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానించిన వైద్య అధికారులు

నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి శాసన సభ్యులుగా కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నికైన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించినట్టు వైద్యాధికారి డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఈఓ తిరుపతి రెడ్డి, సూపర్వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్స్ వేణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ఆధ్వర్యంలో తలేకలన్(పెత్తుల్ల) కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా పని చేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామన్నారు. అధికారులతో ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరి పండు, సత్తు శేషాంక్ రెడ్డి, సుదర్శన్, నారన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శశివర్ధం, జంగయ్య, విష్ణు వర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కన్నారెడ్డి, వెంకటేష్, మహేందర్, మైసయ్య, మైసయ్య, పాండు, ప్రభు, శివ, మహేష్, శ్రీను, కిరణ్, బీమా, శ్రీశాంత్, లింగం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం అభినందనీయం

- శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి
- ఏసీపీతో కలిసి ఆమనగల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ
- సీసీ కెమెరాల పరిశీలనకు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ప్రారంభం
- నేరాల అదుపుతో పీస్ ఫుల్ స్టేషన్ గా కితాబు





నవతెలంగాణ-ఆమనగల్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆమనగల్ పోలీస్ సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో విధులు నిర్వహించడం అభినందనీయమని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఏసీపీ రంగస్వామితో కలిసి ఆమనగల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈసందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ బాల్ రామ్ నేతత్వంలో స్థానిక పోలీసులు సమర్పించిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను సీసీ కెమెరాలతో అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ప్రారంభించి సీసీ కెమెరాల నిర్వాహణను డీసీపీ పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడం అభినందనీయం అన్నారు. ఆమనగల్ పట్టణంలో ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకోసం ఉన్నత అధికారులకు నివేదికలను అందజేసినట్టు చెప్పారు. అదేవిధంగా పట్టణంలో నూతన పోలీస్ స్టేషన్ భవనంతో పాటు సీఐ, ఏసీపీ కార్యాలయాల నిర్మాణానికి కావలసిన విశాలమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జిల్లా అధికారులకు నివేదించాలని ఏసీపీ రంగస్వామికి సూచించారు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై వెళ్ళే వాహనాల రద్దీతో పాటు దినదినాభివద్ధి చెందుతున్న ఆమనగల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ పోలీసులను పురమాయిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, నమోదైన కేసుల వివరాలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐలు బాల్ రెడ్డి, యాదయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

